# ములుకనూరులో దివంగత వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు



భీమదేవరపల్లి వాయిస్ టుడే జులై 8: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో వైఎస్ జయంతి జరుగగా నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ.. వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శమని, రాజకీయాల్లో ఇచ్చిన మాటకు కట్టుబడిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు.

పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న వైఎస్సార్ స్ఫూర్తితో హాత్ సే హాత్ జోడో యాత్ర చేసానని రాహుల్ గాంధీ ప్రకటించడం వైఎస్సార్ గొప్పతనానికి నిదర్శనమన్నారు. రాజశేఖర్ రెడ్డి 2004 మే 14న తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, ఉచిత విద్యుత్, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిల రద్దుపై తొలి, మలి సంతకాలు చేసి ప్రజలకు మరింత దగ్గరయ్యారని అన్నారు. అది మొదలు ఎన్నో ప్రజా ప్రయోజన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసారని గుర్తుచేసారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి పథకాలు ఆయనను చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేసాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, మాజీ వైస్ ఎంపిపి మాడుగుల ఎజ్రా, చిదురాల స్వరూప, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ ఎంపిటిసి బొల్లంపల్లి రమేష్, పొన్నాల మురళి, బొల్లంపల్లి షడ్రేక్, గట్టు ప్రభాకర్, పూర్ణచందర్, పోల్సాని గోపాల్ రావు, కొమురయ్య, కుమారస్వామి, సతీష్, కళావతి, స్వర్ణలత, మంజుల, శారదా, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 8 : బోయినపల్లి మండలం బూరుగుపల్లి చెందిన కాంగ్రెస్ నాయకుడు గంగిపల్లి లచ్చయ్య కుమారుడు గంగిపల్లి తిరుపతి ఇటీవల గల్ఫ్ దేశంలో ప్రమాదవశాత్తు మృతి చెందగా సోమవారం కాంగ్రెస్ నాయకులు గంగిపల్లి లచ్చయ్య తో పాటు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ , బోయిని ఎల్లేష్ యాదవ్, నిమ్మ వినోద్ రెడ్డి లు ఉన్నారు



## కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రిని కలిసిన శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం కమిటీ సభ్యులు

### శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయానికి సోలార్ ప్లాంట్ ని' మంజూరు చేస్తానన్న కేంద్ర మంత్రి


జమ్మికుంట జూలై 8 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణం కేశవపురంలో శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం విద్యాలయం గత 47 సంవత్సరాలుగా విలువలతో కూడుకున్న విద్యను అందిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా ధైర్యాన్ని అందిస్తూ, దేశ సంరక్షణకై శిక్షణ ఇస్తున్న సంస్థ శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం అని, అలాంటి సంస్థకు తక్షణమే "సోలార్ ప్లాంట్" కు కృషి చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తేల రాజమౌళి, ప్రబంధకారిణి అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఆకుల రాజయ్య, ప్రధాన ఆచార్యులు పొలసాని సుధాకర్ రావు, సరస్వతి శిశు మందిర్ సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో మంత్రి సీతక్క పర్యటన నేడు..

ములుగు: పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మంగళవారం ములుగు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంతో పాటు.. దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే వాహనాలు, చక్రాల కుర్చీల పంపిణీ చేయనున్నారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలు.. శంకుస్థాపనలతో పాటు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

## కలకలం రేపుతున్న సికాస వ్యవస్థాపక కమిటీ సభ్యునీ కిడ్నాప్

### పోలీసులా ? లేక మావోయిస్టులా?
### కిడ్నాప్ చేసింది ఎవరనే అయోమయంలో కుటుంబ సభ్యులు



జమ్మికుంట జూలై 8(వాయిస్ టుడే): మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు, సికాస వ్యవస్థాపక కమిటీ సభ్యుడు మహమ్మద్ హుస్సేన్ రియాజ్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ ను తెల్లవారు జామున జమ్మికుంట లోని ఆయన నివాసంలో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి టాటా సుమో వాహనం లో బలవంతంగా ఎక్కించుకుని వెళ్లారని కుటుంబ సభ్యులు తెలిపారు. 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉద్యమంలో పనిచేసిన రమాకాంత్ జార?ండ్ రాష్ట్రంలో అరెస్ట్ అయిన హుస్సేన్ 14 సంవత్సరాలు జైలు జీవితం అనుభవించాడు అనారోగ్య కారణాలతో బెయిల్ పై విడుదలై 10 సంత్సరాలుగా జమ్మికుంటలో సాధరణ జీవితం గడుపుతున్న రమాకాంత్.

## గ్రామపంచాయతీ నోటీసులను తిరస్కరిస్తున్న పరిశ్రమ యాజమాన్యం

**కోట్లల్లోగ్రామ పంచాయతీలకు నష్టం**

**లిఖితపూర్వకంగా నోటీసులు పంపిన. స్పందించని యాజమాన్యాలు.**

**పన్ను కట్టమంటే అధికారులకే బెదిరింపులు.**

**ఏళ్లు గడుస్తున్నా కట్టని పన్నులు.**

**అంతా మా ఇష్టం అంటున్న యాజమాన్యాలు**

**ఫోన్ చేసిన స్పందన కరువు పంచాయతీ సెక్రెటరీ: కిషన్**



వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో ఇది భిన్నంగా నడుస్తుంది గ్రామపంచాయతీలు పన్ను ఎగవేతలో.నెంబర్ వన్ స్థానంలో ఉందని అనటంలో సందేహం లేదని సామాన్య ప్రజలు ఈ మధ్యకాలంలో వస్తున్న వార్త కథనాలతో తెలుసుకున్న సామాన్య ప్రజలు గుప్పుమంటున్నారు. లిఖితపూర్వకంగా గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేసిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న యాజమాన్యాలు కొందరైతే గ్రామపంచాయతీ అధికారులపై తప్పు నెట్టి తప్పించుకునే వాళ్ళు ఉన్నారు. అధికారులను బెదిరిస్తూ పబ్బం గడుపుతున్న మరికొందరు. వివరాల్లోకి వెళ్ళితే... సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల ఎర్రగుంట తండా గ్రామపంచాయతీ సరిహద్దుల్లో ఉన్నటువంటి డాక్టర్ ఫ్రెండ్స్ కాంటాన్ మిల్లు నిర్మాణానికి సంబంధించినటువంటి బ్లూప్రింట్ ఇతర ఎన్వోసీ సర్టిఫికెట్లు అప్రూవల్ డాక్యుమెంట్లు గ్రామపంచాయతీకి అందించాలని పూర్తి వివరాలు గ్రామపంచాయతీకి తెలియజేయాలని నోటీసులు ఇవ్వడం అయినది ఇచ్చినా స్పందించని యాజమాన్యం మూడు రోజుల్లోగా ప్రతి సర్టిఫికెట్లు గ్రామపంచాయతీకి అప్పగించాలని తెలియజేసిన స్పందన లేదు మరల రెండవ నోటీసు పంపించినాము అయినా స్పందన లేదు గ్రామపంచాయతీ పన్ను కట్టమంటే గ్రామ పంచాయతీ సిబ్బందిని బెదిరిస్తున్నారు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన లేదు ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి కిషన్ అన్నారు.

## జర్నలిస్ట్ విష్ణు దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి, వోడితల ప్రణవ్

జమ్మికుంట జూలై 8(వాయిస్ టుడే): పి.సి.సి.మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి సోదరుడు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పత్తి విష్ణువర్ధన్ రెడ్డి దశదిన కర్మలను పురస్కరించుకొని మానకొండూరు కాంగ్రెస్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ సోమవారం రోజున జమ్మికుంట లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. జర్నలిస్టు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి దశదినకర్మలను పి.సి.సి.మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి నిర్వహించగా.. ఇట్టి కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ. వోడితల ప్రణవ్ మరియు కాంగ్రెస్ నాయకులు కర్యర్తలతో కలిసి విష్ణు వర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభతిని తెలియ జేశారు. వీరి వెంట జమ్మికుంట పట్టణం లోని కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, పుదరి రేణుక శివకుమార్ గౌడ్, సాయిని రవి, గుడెపు సారంగపాణి మరియు హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాలు నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు,కార్యక్రమానికి హాజరయ్యారు.



## బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శిగా కుసుంబ ఆదర్శ్



కరీంనగర్ జులై 08(వాయిస్ టుడే )బి.సి విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుసుంబ ఆదర్శ్ నీ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి నియమించారు. నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ పటేల్ కరీంనగర్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ కరీంనగర్ జిల్లా యువజన సంఘం వర్కింగ్ పెసిడెంట్ మాదాసు సంజీవ్ పటేల్ కృతజ్ఞతలు ధాన్యవాదములు తెలియజేస్తున్నాను. బీసీ యువత సమస్యల పరిష్కరించుటకు నావంతు కృషి చేస్తానని, పెండింగ్ లో ఉన్న బీసీ రుణాలు సాధించేవరకు, బీసీల్లో ఉన్న అన్ని ఫెడరేషన్ల కు బడ్జెట్ కేటాయించే వరకు పోరడుతానని కుసుంబా ఆదర్శ్ తెలిపారు.

## సూడా చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన దండి రవీందర్



కరీంనగర్ జులై 08(వాయిస్ టుడే )కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులై బాధ్యతలు తీసుకున్న సందర్భంగా సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దండి రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కోమటిరెడ్డి కి శు భాకాంక్షలు తెలిపారు...

## ఘనంగా వైయస్సార్ జయంతి

### నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 8 : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా నాలుగు సార్లు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు పిసిసి అధ్యక్షునిగా రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం జరిగిందన్నారు పేద ప్రజల కోసం ఆలోచన చేసి ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ , వృద్ధులకు పెన్షన్, ఆపదలో ఉన్న వారికి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇప్పటికీ పేద ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజీ డిసిఎంఏస్ చైర్మన్ ముధుగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, మాజీ ఎంపీటీసీలు అప్పనపల్లి ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్, నాయకులు బోయిని ఎల్లేష్ యాదవ్, నాగుల వంశి గౌడ్, నిమ్మ వినోద్ రెడ్డి, శాలివాహన శ్రీనివాస్, నల్లగొండ శ్రీనివాస్ గౌడ్,అహమ్మద్ , జంగ సత్యం,తిరుపతి రెడ్డి,డబ్బు వెంకట్ రెడ్డి,పొత్తూరి మహేందర్,ఏనుగుల ప్రశాంత్ , పిట్టల రమేష్ , దూస జనార్ధన్ , భాబు,పోలే కొమురయ్య , గంగిపల్లి లచ్చయ్య , రాజు తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీతో కాలయాపన చేస్తుంది

**రైతుబంధు ఇప్పటివరకు జమ చేసింది లేదు**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడపల్లి బాబు**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 8: కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కాలయాపన చేస్తూ రైతులను నట్టేట ముంచుతుందని రుణమాఫీ పేరుతో కాలయాపన చేస్తూ రైతుబంధు ఇప్పటివరకు రైతులకు జమ చేయలేదని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడపల్లి బాబు ఎద్దేవా చేశారు. బోయినపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఎడపల్లి బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమంది కి మాత్రమే ఏసంగిలో రైతుబంధు చేసిందని కానీ చాలామంది రైతులకు ఎసంగి పంట తో వర్షాకాలం పంటకు ఇప్పటివరకు రైతుబంధు జమ చేయకపోవడం బాధాకరమని అన్నారు. పెట్టుబడి పెట్టడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ రైతు రుణమాఫీ పేరుతో కాలయాపన చేస్తూ రైతు బంధును మర్చిపోయిందని అన్నారు. ఇప్పటికైనా రైతుల బాధలను దృష్టిలో పెట్టుకొని రైతుబంధు వేసి పెట్టుబడికి సాయం చేయాలని అన్నారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏఎస్పీని కలిసిన బీజేవైఎం అధ్యక్షుడు కొనుకటి హరీష్




వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 8: వేములవాడ సబ్-డివిజను కు ఇటీవల నూతనంగా వచ్చిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి నీ సోమవారం బీజేవైఎం అధ్యక్షులు కొనకటి హరీష్ మర్యాదపూర్వకంగా కలిసి బాల రాముని విగ్రహాన్ని అందజేశారు.